క్లుప్తంగా

'ధరణి' దరఖాస్తులు పరిష్కరించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ దామోదర్‌రావు

దుమ్ముగూడెం: మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీఓ దామోదర్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్‌ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న భిక్షమయ్య

అశ్వాపురం: మండల పరిధిలోని గిరిజన గ్రామం గొందిగూడెంలో ఇసుకవాగుపై వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయాయని వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)కు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను భిక్షమయ్య కలిశారు. ఇసుకవాగు పై వంతెన పనులు నిలిచిపోవడంతో వర్షాలకు గిరిజనులు కనీస సౌకర్యాలు అందక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలో సీటు



ధరహాసిని

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఉక్కుర్తి ధరహాసిని బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు హెచ్‌ఎం పద్మావతి శుక్రవారం తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

కవితకు ప్రశంసాపత్రం

ములకలపల్లి: మండలపరిధిలోని తిమ్మంపేటకు చెందిన పోతుగంటి క్రాంతి రచించిన కవితకు ప్రశంసాపత్రం దక్కింది. 'పర్యావరణానికో మొక్క నాటుదాం' శీర్షికన శ్రీశ్రీ కళాపీఠం ఇటీవల కవిత పోటీ నిర్వహించగా క్రాంతి కవిత 'అడవిలేని భూమి అంధకారమే' కవిత టాప్-10లో నిలిచింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 400 పాల్గొన్న ఈపోటీల్లో, క్రాంతి కవిత చక్కటి స్థానం దక్కింది.

పోలవరం ముంపుపై చర్చించాలి

బూర్గంపాడు: పోలవరం ముంపునకు గురయ్యే తెలంగాణలోని బూర్గంపాడు, నాగినేనిప్రోలు, సారపాక, మోతె, ఇరవెండి గ్రామాల భవితవ్యంపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించి స్పష్టతనివ్వాలని బీఆర్‌ఎస్ నాయకులు కేవీ.రమణ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రామాలు పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే నీటి మునకలోనే ఉంటాయన్నారు. జల వనరుల శాఖ నిపుణులు ఈ గ్రామాల ముంపుపై హెచ్చరిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం ఏరియా వైద్యశాలలో స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభించారు. డీవైసీఎంఓ మేరికుమారి ఆధ్వర్యంలో శుక్రవారం స్కీనింగ్ టెస్ట్‌లు వైద్యులు శేషగిరిరావు, సురేష్, రవి కుమార్, రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా 155 మంది కాంట్రాక్ట్ కార్మికులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. క్లర్క్, అర్చన, మెట్రిన్ సారా, సిస్టర్ రత్న కుమారి, సునీత సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

చర్ల: జూలై 8న దుమ్ముగూడెం మండలంలోని గంగోలులో జరిగే తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం చర్లలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, నాయకులు తిరుపతిరావు, రామారావు, పాలెం సత్యనారాయణ, నాగేశ్వరరావు, నాగరాజు, ఆదిలక్ష్మి, వామనరావు, పాల్గొన్నారు.

విస్తృతంగా ఎమ్మెల్యేల పర్యటన

భద్రాద్రి సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలలో శుక్రవారం ఆయన పర్యటించి కాలనీ వాసుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వివరించారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉందని, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. కరకట్టను ఆనుకుని ఉండడంతో ఖాళీ స్థలం ఎక్కువగా ఉండడంతో వర్షపు నీరు చేరి దోమలు చేరుతున్నాయని, అలాగే విద్యుత్ సమస్య అధికంగా ఉందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం రమాకాంత్,



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావ్

బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, వెంకటరెడ్డి, ఎండి ఖాసింబి, చెగొండి శ్రీనివాస్, సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేష్, క్రాంతి, విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత కరెంట్, గ్యాస్ సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలని, సమస్యలుంటే ఎంపీడీఓ కార్యాలయంలో పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో ముత్యాలమ్మ నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ తరుణ్‌రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ముత్యాలమ్మ నగర్ -4 సంతోష్‌నగర్-3 సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి వీధుల్లో తిరిగి గ్రామస్తులతో మాట్లాడారు. వీధిలైట్లు, డ్రెయినేజీలపై వినతిపత్రాలు అందజేశారు. వెంటనే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కల్లా వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సంతోష్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

లో భారీగా నీరు నిలవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నీరు మళ్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, అధికారులు శ్రీనివాసరావు, వీరస్వామి, జయలక్ష్మి, సైదులు, రామారావు, సక్రు, లారెన్స్, అరుంధతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, తరుణ్‌రెడ్డి, కోటేశ్వరరావు, గణేశ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గాండ్ల సురేశ్, శ్రీను నాయక్, పాల్గొన్నారు.

త్వరలోనే ఇండోర్ స్టేడియం నిర్మాణం: ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియాన్ని మంజూరు చేసిందని, త్వరలోనే నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన క్రీడాశాఖ, స్థానిక రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి ఇండోర్ స్టేడియం కోసం అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానిక పల్లె ప్రకృతి వనం సమీపంలోని ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాన్ని ఎంపిక చేశారు. అనంతరం స్థ లాన్ని కొలతలు వేసి క్రీడా శాఖకు హద్దులు చూపించారు. తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, ఎంపీటీసీ మిండా హరి, నండ్రు రమేష్, రేమళ్ల కేధార్‌నాథ్, శ్రీను, రామారావు పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. మందలపల్లిలో పంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి, డీలర్‌కు పలు సూచనలు చేశారు. ప్రజలతో ముచ్చటించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించారు.



అశ్వారావుపేటరూరల్: ఇండోర్ స్టేడియం కోసం స్థలానికి కొలతలు వేస్తున్న అధికారులు, పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

కరకగూడెం/గుండాల/దుమ్ముగూడెం: కరకగూడెం, గుండాల, దుమ్ముగూడెం మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని పలు గ్రామాలల్లో, కూడళ్లలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలసాయి. అమాయకుల ప్రాణాలు ఎంతకని తీసుకుంటారని, అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తున్న మావోయిస్టులను గ్రామాలకు రావనియొద్దని సదరు వాల్ పోస్టర్లో రాసి ఉంది. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపించిన అనుమానితులుగా ఎవరినైనా గుర్తించిన ప్రజలు తక్షణమే సమాచారం అందించాలని కరకగూడెం ఎస్సై రాజేందర్ తెలిపారు.

అశ్వారావుపేటలో 38.6 మి.మీ వర్షపాతం

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి నుంచి మొదలైన వర్షం తెల్లవారుజాము వరకు పడింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవగా, మండలంలో 38.6 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదైనట్లు స్థానిక వ్యవసాయ కళాశాల అధికారులు ప్రకటించారు.

ఇసుక లారీల అడ్డగింత

అశ్వాపురం: మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామంలో ఇసుక ర్యాంపు నుండి వెళ్తున్న ఇసుక లారీలను శుక్రవారం రాత్రి గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇసుక లారీలను ఇష్టారాజ్యంగా తోలడంతో రహదారి అధ్వానంగా మారుతోందని గ్రామస్తులు వాపోయారు. అమ్మగారిపల్లి నుంచి జగ్గారం క్రాస్ రోడ్డు వరకు ఇసుక లారీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ సాయంత్రం వరకు ఉంటే ఇసుక లారీలు అర్ధరాత్రి వరకు నడపుతున్నారన్నారు. అధికారులు స్పందించి ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

- డీఆర్‌డీఓ విద్యాచందన



నర్సరీలను పరిశీలిస్తున్న విద్యాచందన

గుండాల: మండలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని డీఆర్డీఓ విద్యాచందన అన్నారు. శుక్రవారం ఆమె ఆళ్లపల్లి మండలంలో పర్యటించారు. పంచాయతీల్లో పెంచుతున్న నర్సరీలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మొక్కలు పెంచడంలో రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఏపీఓ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ



మొక్కలు నాటుతున్న నాయకులు

ములకలపల్లి: మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని బీజేపీ మండలాధ్యక్షుడు గుగులోతు శంకర్‌నాయక్ అన్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాలను పురస్కరించుకొని మండలకేంద్రంలోని శిశుమందిర్ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు పాలకుర్తి ప్రసాద్, పూనెం నవీన్, పద్దం బుజ్జి, అత్యం సాయి, జర్పుల శివ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం



ఆందోళన చేస్తున్న నాయకులు, కార్మికులు

బూర్గంపాడు: 13వ వేతన ఒప్పంద హామీలను అమలు చేయటంలో గుర్తింపు కార్మికసంఘం విఫలమైందని బీఆర్‌టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి ఆరోపించారు. ఐటీసీ పీఎస్‌పీడీ మెయిన్‌గేట్ వద్ద శుక్రవారం బీఆర్‌టీయు, సీఐటీయూ, ఐఈయూ యూనియన్ల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేతన ఒప్పంద హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

మణుగూరు టౌన్: మండల పరిధిలోని అశోక్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని రెవెన్యూ అధికారులకు తెలియడంతో సదరు భూమిని శుక్రజువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆర్‌ఐ లీలావతి, రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. బోర్డును తొలగించిన నేపథ్యంలో చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాఘవరెడ్డి హెచ్చరించారు.

పాఠశాలల సందర్శన

అశ్వారావుపేటరూరల్: మండల కేంద్రంలోని నందమూరినగర్, ఏఎస్‌ఆర్ నగర్, బీసీ కాలనీలోగల ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం అశ్వారావుపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం హరిత సందర్శించారు. విద్యార్థుల ప్రగతి, హాజరు, రికార్డులను తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన హాజరును ఎండీఎం యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పినపాక: సూచనలు చేస్తున్న వైద్యాధికారి

పినపాక: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పినపాక వైద్యాధికారిని దుర్గాభవాని అన్నారు. శుక్రవారం సీతంపేట పంచాయతీ విప్పలగుంపు వలస ఆదివాసీ గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామంలో బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేశారు. ఎంఓ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

దోమలమందు పిచికారీ

దుమ్ముగూడెం : మండలంలోని పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోవిందాపురం, చిన్న ముసలిమడుగు గ్రామాల్లో డాక్టర్ రేణుకారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం దోమలమందు పిచికారీ చేపట్టారు. మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం నర్సమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మండల పరిధిలోని పగిడేరు పంచాయతీ ఎస్టీ కాలనీలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం: దోమలమందు పిచికారీ..



మణుగూరు రూరల్: రక్తనమూనాలను సేకరిస్తున్న వైద్యసిబ్బంది

కార్డన్ సెర్చ్



దోమతెరలను పంపిణీ చేస్తున్న సీఐ

చర్ల: మండలంలోని కుర్నపల్లి గ్రామంలో శుక్రవారం పోలీసు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, గ్రామంలో నివసిస్తున్న వారి గుర్తింపు కార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సీఐ ఏ.రాజువర్మ దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘ విద్రోహ శక్తులపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామంలోకి ప్రవేశిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

డిమాండ్‌కు సరిపడా బొగ్గు అందించాలి



బొగ్గు రవాణాను పరిశీలిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్: వినియోగదారుల అవసరానికి తగ్గ రీతిలో డిమాండ్‌కు సరిపడా బొగ్గును అందించాలని జీఎం(సీహెచ్‌పీ) తిరుమలరావు అన్నారు. శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన కేసీహెచ్‌పీలో బొగ్గు రవాణాను పరిశీలించారు. బ్రేక్ డౌన్‌కు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపటాలన్నారు. అనంతరం ఓసీ-4, మణుగూరు ఓసీలను పరిశీలించారు. అధికారులు లక్ష్మీపతిగౌడ్, రమేష్, వెంకట్‌రావు, వీరభద్రుడు, శ్రీనివాసమూర్తి, అనురాధ, మధుసూదన్, సాయిల సురేష్ తదితరులు ఉన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ అందజేస్తున్న సభ్యులు

భద్రాచలంటౌన్: పట్టణం కూనవరం రోడ్డులోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలోని విద్యార్థులకు భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మహిళా సభ్యులు శుక్రవారం నోట్ బుక్‌లను అందజేశారు. ఉపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

హోమియో మందులు..

దమ్మపేట: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఖమ్మంకు చెందిన హోమియో డాక్టర్ నాగేంద్ర బాబు, సీజనల్ జ్వరాలు ప్రబలకుండా మందులు పంపిణీ చేశారు. దారా యుగంధర్, ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రాంభద్రం, సుబ్బారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దు..

మణుగూరు రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు మార్గాలకు ఆకర్షితులు కావొద్దని, సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల లీగల్ ఎయిడ్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ విద్య ఎంతో ప్రాధాన్యమైందని, ప్రతీ విద్యార్థి జీవిత లక్ష్యానికి చేరుకోవడానికి ఇంటర్మీడియట్ విద్య పునాది లాంటిదన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి శిక్షణ తప్పదన్నారు. విద్యార్థులంతా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ యూసఫ్, న్యాయవాదులు సర్వేశ్వరరావు, కూర్మా విజయ్‌రావు, కవిత, జాడి చొక్కయ్య, శ్రీనివాసరావు, పోశం భాస్కర్, రుద్ర వెంకట్, అధ్యాపకులు సీహెచ్ పద్మావతి, బాబురావు, సురేష్, ఎండి.నజీనీమ్ కౌసర్, గీతా, బ్రహ్మయ్య, కిరణ్‌కుమార్, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ సూరిరెడ్డి

ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారకులను శిక్షించాలి

మణుగూరు రూరల్ : అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కార్యదర్శి పద్దం శ్రీను, రంజిత్, ఏశప్, రామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

అశ్వాపురం: మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులకు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, రక్షణ పరికరాలు అందజేయాలని విన్నవించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు ఏడెల్లి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, రాంబాబు, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ



క్షేత్ర సందర్శనలో దేశీ సభ్యులు, సమన్వయకర్త

దమ్మపేట: వ్యవసాయ క్షేత్ర పర్యటనతో దేశీ సభ్యులకు సేంద్రియ వ్యవసాయంపై సమగ్ర శిక్షణ శుక్రవారం నిర్వహించారు. మండలంలోని మందలపల్లి గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతు దేవరపల్లి హరి వ్యవసాయక్షేత్రాన్ని కొత్తగూడెంకు చెందిన దేశీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు హరి, తన వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ విధానం ద్వారా పామాయిల్, కోకో, కొబ్బరి పంటలను సాగుచేసే పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. సమన్వయ కర్త డేవిడ్ జయపాల్ రావు, రంజిత్, దేశీ సభ్యులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి..

- వారం వ్యవధిలోనే రెండుసార్లు కోతకు గురైన డైవర్షన్ రోడ్డు



మట్టి కొట్టుకుపోయి బయటపడిన పైపులు

ములకలపల్లి: మండలంలోని ముత్యాలంపాడు శివారు పాలవాగు డైవర్షన్ రోడ్డు మరోమారు కోతకు గురైంది. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు మోరీల మీద మట్టి కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో హుటాహుటిన చర్యలు చేపట్టి, రహదారి సౌకర్యం కల్పించారు. పాలవాగుపై నూతన వంతెన నిర్మిస్తున్న క్రమంలో తాత్కాలికంగా డైవర్షన్ రోడ్డు వేశారు. కాగా మే నెల 25వ తేదీన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఆయాగ్రామాల ప్రజలకు రహదారి కష్టాలు మొదలయ్యాయి. ఒక రోజు అనంతరం మళ్లీ మోరీలు వేసి, రాకపోకలు పునరుద్ధరించారు. ఇదిలాఉండగా, ఇటీవల కురిసిన వార్షాలకు బుధవారం తెల్లవారుజామునే రోడ్డు కోతకు గురైంది. రోజంతా శ్రమించి, సాయంత్రానికి తిరిగి రోడ్డు వేశారు. ఐతే మరలా శుక్రవారం ఉదయానికి రోడ్డు కోతకు గురికాగా, మారుమూల ఆదివాసీలు నానాతిప్పలు పడ్డారు. స్పందించిన అధికారులు యుద్ధప్రాతిపదికన డైవర్షన్ రోడ్డు నిర్మించారు. ఒకే వారంలో రెండు పర్యాయాలు రోడ్డు కోతకు గురైంది. ఇకనైనా పటిష్టంగా డైవర్షన్ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పన్నాలాల్, రాంప్రసాద్, గాంధీ, శ్రీను,నాగమణి, తులసి, సరస్వతి, సీతలను హెచ్‌యం బొల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి బదిలీ అయిన ఉపాధ్యాయుల రూ.9 వేలు అందజేశారు.